ఆర్‌టీఐహెచ్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభం

అమరావతి, ఆంధ్రప్రభ: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో కృత్రిమ మేధస్సు, డీప్ టెక్ రంగాల అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. దీన్ని మంగళవారం ఆర్‌టీఐహెచ్ సీఈఓ పి.ధాత్రిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాన్ని దేశంలో ప్రముఖ ఏఐ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మార్కెట్ యాక్సెస్, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణకు అవసరమైన సహకారాన్ని అందించడంతో పాటు విద్య, పరిశోధన సంస్థలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ధాత్రిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బూట్ స్ట్రాప్ సీఈఓ అనంత్ కుమార్, తమిళనాడు ఏఐ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. ఆర్తిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీపీ డెవలపర్స్ ఫేక్ ప్రచారంపై టీటీడీ ఆగ్రహం

తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: తిరుపతి హైవేలో ప్లాట్లు కొనుగోలు చేస్తే జీవితాంతం శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో ఎస్‌సీపీ డెవెలప్పర్స్ పేరుతో కొందరు చేస్తున్న ప్రచారాన్ని టీడీడీ ఖండించింది. ఇలాంటి రీల్స్‌తో టీటీడీకి సంబంధం లేదని స్పష్టంచేసింది. శ్రీవారి దర్శనానికి సంబంధించిన అన్ని విధానాలు, మార్గదర్శకాల ప్రకారమే అమలులో ఉంటాయి. ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలు భక్తులను ఆకర్షించేందుకు టీటీడీ పేరు, శ్రీవారి పేరు, దర్శనాల పేరును ఉపయోగించి తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమైన చర్యని, ఇటువంటి తప్పుడు ప్రకటనలు, సోషల్ మీడియా రీల్స్, వాణిజ్య ప్రకటనలను నమ్మి మోసపోవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా, సదరు ప్రకటనను పరిశోధించే క్రమంలో ఆ సంస్థ వ్యాపార ప్రకటనను సోషల్‌మీడియా నుంచి తీసివేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అయినప్పటికి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తాజా ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని టీడీపీ ఒక ప్రకటనలో పేర్కొంది.

డీఎస్సీ అక్రమాలపై హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ పిల్

అమరావతి, ఆంధ్రప్రభ : మెగా డీఎస్సీ-2025 నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ దర్యాప్తు కోరుతూ వైసీపీ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. నియామకాలకు సంబంధించిన రికార్డులు, సర్వర్లు, జవాబు పత్రాలు, ఇతర ఆధారాలను భద్రపరచాలని, డీఎస్సీ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐతో ప్రాథమిక విచారణ జరిపించాలని పిటిషన్‌లో కోరారు. అర్హత ఆధారంగా కాకుండా కొందరికి ప్రయోజనం చేకూరేలా నియామకాలు జరిగాయని, పరీక్షల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. జిల్లాల వారీగా పూర్తి మెరిట్, రోస్టర్ జాబితాలను వెల్లడించాలని, స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమ నియామకాలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. లక్షలాది నిరుద్యోగ యువత ప్రయోజనాల కోసమే ఈ వ్యాజ్యం దాఖలు చేసినట్లు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

అటవీ సంరక్షణలో.. టెక్నాలజీ!

- నిఘా శాటిలైట్లు, డ్రోన్ల వినియోగం
- సాంకేతికతతో అడవులకు నిఘా
- ఏఐతోనూ అటవీ సంరక్షణకు చర్యలు
- రేడియో కాలర్‌తో వన్యప్రాణుల ట్రాకింగ్
- సరికొత్తగా శాటిలైట్ ఫైర్ అలర్ట్‌వ్యవస్థలు
- జీపీయస్ లోకేషన్‌తో మొక్కల పెంపకంపై నిఘా

అమరావతి, ఆంధ్రప్రభ: అడవుల సంరక్షణలో ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. శాటిలైట్లు, జీఐఎస్, జీపీఎస్, డీజీపీఎస్, డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్, లైడార్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతికతతో అడవులను 24 గంటలూ పర్యవేక్షిస్తూ ఆక్రమణలు, అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణుల సంచారం, అటవీ మార్పులను రియల్‌టైమ్‌లో గుర్తిస్తోంది. జీయోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) ద్వారా అటవీ సరిహద్దులు, చెట్ల రకాలు, వర్షపాతం, భూభాగ స్వరూపం, వన్యప్రాణుల సంచార మార్గాలు, అటవీ నేరాల వివరాలను డిజిటల్ మ్యాపుల రూపంలో నమోదు చేస్తున్నారు.

డీజీపీఎస్ సాయంతో అటవీ భూముల సరిహద్దులను కచ్చితంగా గుర్తించి ఆక్రమణలను గుర్తించే అవకాశం ఏర్పడింది. శాటిలైట్లు, డ్రోన్ల ద్వారా అడవుల్లో మార్పులు, అగ్నిప్రమాదాలు, చెట్ల ఆరోగ్యం, నేల తేమ, నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శాటిలైట్ ఆధారిత ఫైర్ అలర్ట్ వ్యవస్థతో అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అలాగే జీఐఎస్, ఏఐ ఆధారంగా పులులు, ఏనుగులు వంటి వన్యప్రాణుల సంచారాన్ని పర్యవేక్షిస్తూ మానవ- వన్యప్రాణుల ఘర్షణలను తగ్గించే చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో డ్రోన్ స్వార్మ్‌లు, హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఏఐ ఆధారిత హెచ్చరిక వ్యవస్థలు, రియల్ టైమ్ డిజిటల్ ఫారెస్ట్ కంట్రోల్ రూమ్‌లను మరింత విస్తృతంగా వినియోగించి అటవీ సంరక్షణను బలోపేతం చేయనున్నట్లు అటవీశాఖ తెలిపింది.

రానున్న రోజుల్లో అత్యాధునిక సాంకేతికతతో రక్షణ..

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మార్గదర్శకంలో అటవీశాఖలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నాం. ఇప్పటికే శాటిలైట్ ద్వారా సమాచారం తీసుకుని నిరంతరం నిఘా ఉంచుతున్నాం. భవిష్యత్‌లో డ్రోన్ స్వార్మ్‌లు, హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెన్సర్లు, ఆటోమేటెడ్ కెమెరా ట్రాప్‌లు, ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రియల్‌టైమ్ డిజిటల్ ఫారెస్ట్ కంట్రోల్ రూమ్‌లు అటవీ నిర్వహణలో మరింత విస్తృతంగా ఉపయోగంలోకి రానున్నట్టు ఏపీ అటవీ దళాల అధిపతి, ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి డాక్టర్ చలపతిరావు తెలిపారు.

ఆయుర్వేద కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం

- 28 మంది విద్యార్థులు అస్వస్థత.. చికిత్స అనంతరం డిశ్చార్జ్

తిరుపతి హెల్త్, ఆంధ్రప్రభ: శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో భోజనం చేసిన 28 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 20మంది బాలికలు, 8 మంది బాలురు ఉండగా, వారిని టీటీడీ సెంట్రల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అనంతరం అందరూ కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశారు. స్విమ్స్ సెంట్రల్ కిచెన్ నుంచి సరఫరా చేసిన ఆహారం కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత సరిగా లేదని విద్యార్థులు ఆరోపించారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి, కిచెన్‌లో పరిశుభ్రత, ఆహార తయారీ, నిల్వ విధానాలను పరిశీలించారు. ఆహార నమూనాలను పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. టీటీడీ జేఈవో శరత్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించి, పూర్తి నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

కాలుష్య నియంత్రణ మండలి డీపీసీ పునర్వ్యవస్థీకరణ

- జేసీఈఈ వంటి ఉన్నత పోస్టుల పదోన్నతులకు కొత్త కమిటీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ (జేసీఈఈ), ఆపై స్థాయి పోస్టులకు పదోన్నతుల కోసం అభ్యర్థుల ఎంపిక చేసే శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఆమేరకు మంగళవారం పర్యావరణ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ 2026 ఆగస్టు 27 నుంచి రెండేళ్లపాటు అమల్లో ఉంటుంది. పదోన్నతులకు అర్హులైన అభ్యర్థుల ఎంపికను ఈ కమిటీ చేపట్టనుంది.

ఐదుగురితో కమిటీ

డీపీసీకి పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ ముఖ్య కార్యదర్శి/ ప్రభుత్వ కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. పరిశ్రమల శాఖ కమిషనర్, ప్రజారోగ్య విభాగం ఇంజినీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా ఉంటారు. సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల అంశాలను పర్యవేక్షించే అదనపు కార్యదర్శి/ సంయుక్త కార్యదర్శి/ఉప కార్య దర్శి మరో సభ్యుడిగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి కమిటీకి సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

కర్ణాటకలో దారుణం

భార్యను ఉరివేసి
చంపిన భర్త - ఆమె కుటుంబ
సభ్యులకు వీడియో కాల్

బెంగళూరు: కర్ణాటకలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను, ఉరివేసి చంపేశాడు. పైగా భార్య చనిపోతున్న దృశ్యాన్ని చూడమంటూ ఆమె తల్లిదండ్రులకు వీడియో కాల్ చేసి పైశాచికంగా ప్రవర్తించాడు. ఈ ఘటన బంగళ్‌కోట్ జిల్లాలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. నిందితుడు ప్రవీణ్‌కు భాగ్యశ్రీ అనే మహిళతో కొంతకాలం క్రితం పెళ్లి జరిగింది. అయితే, పెళ్లైనప్పటి నుంచి అతడికి ఆమెపై అనుమానం ఉండేది. మరొకరితో వివాహేతర సంబంధం ఉందని సందేహించేవాడు. దీంతో అనేకసార్లు భార్యా భర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. తరచూ తిడుతూ, కొడుతూ ఉండటంతో భర్త వేధింపులను తట్టుకోలేక ఆమె పుట్టింటికి వెళ్తూవుండేది. మళ్లీ కొద్ది రోజులకు తిరిగొచ్చేది. అలా, ఇటీవల కూడా పుట్టింటికి వెళ్లింది. అత్తగారింటికి వెళ్లిన ప్రవీణ్, కలిసుంటామని నమ్మబలికాడు. అతడి మాటలు నమ్మిన భాగ్యశ్రీ కుటుంబ సభ్యులు ఆమెను అతడితో పంపించేందుకు అంగీకరించారు. దీంతో సోమవారం ఉదయమే భాగ్యశ్రీ తన భర్త వద్దకు వెళ్లింది. అదే రోజు రాత్రి భార్యను కొట్టిన ప్రవీణ్, దుప్పటితో ఉరివేశాడు. ఆమె గిలగిలా కొట్టుకుంటుండగా అతమామలకు వీడియో కాల్ చేశాడు. భాగ్యశ్రీ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేశారు.

ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి రూ.12.6 కోట్లు

అమరావతి, ఆంధ్రప్రభ: ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.12.60 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశిత హెడ్ ఆఫ్ అకౌంట్ కింద ఈ నిధులను కేటాయించారు. తదుపరి చర్యలు చేపట్టాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

అటవీశాఖ మాజీ బీట్ అధికారిపై విచారణ ముమ్మరం

అమరావతి, ఆంధ్రప్రభ: కర్నూలు సర్కిల్ ధోన్ రేంజ్ బనగానపల్లి సెక్షన్ పరిధిలోని జీఏ బాద్ బీట్‌లో చేపట్టిన మొక్కల పెంపకం పనుల్లో గుర్తించిన అక్రమాలపై రిటైర్డ్ ఫారెస్ట్ బీట్ అధికారి గురుమూర్తిపై విచారణను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. గురుమూర్తిపై క్రమ శిక్షణ చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం, ఇప్పటికే జిల్లా అటవీ అధికారి శ్యామలను విచారణ అధికారిగా నియమించింది. తాజాగా విచారణ అధికారికి ప్రభుత్వ తరపున కేసును సమర్పించేందుకు ప్రియాంకను ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా నియమించింది.

ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM
No.S.III (3)/ O.S./Manpower/2026-27
Date:28-07-2026
TENDER NOTICE
E- Tenders are invited through e-procurement from the eligible and reputed agencies for providing services of manpower on contract (outsourced) basis. **Last Date for submission of Tenders : 11-08-2026 by 04:00 PM.**
For details visit:
https:// tender.apeprocurement.gov.in.
Sd/- Registrar

INDEL MONEY
కార్పొరేట్ కార్యాలయం : **ఇండెల్ మనీ లిమిటెడ్**
IIIవ అంతస్తు ఇండెల్ హౌస్, చంగంపుజా నగర్,
సౌత్ కలమస్సేరి, ఎర్నాకులం - 682033
టెలి : 0484-2933999, ఇ:customercare@indelmoney.com

బంగారం వేలం ప్రకటన

స్పష్టముగా తనఖాలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణముల బహిరంగ వేలం 27-08-2026 న ఉ॥11.00గం.లకు దిగువ శాఖల వద్ద నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. అనేకసార్లు సమాచారం ద్వారా తెలియజేసినప్పటికీ అతడు/ఆమె రుణ మొత్తం చెల్లింపులో విఫలమైన డిఫాల్టెడ్ ఖాతాదారుల బంగారు ఆభరణాలను మేము వేలం వేస్తున్నాము. ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా సంబంధిత శాఖల వద్ద ప్రదేశం లేదా తేదీ మార్పులను ప్రదర్శిస్తూ తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా ఏదేని ఇతర రోజులలో వేలంకాని ఐటంలు వేలం వేయబడును.

పూర్ణా మార్కెట్ - 30004800002314, **విజయనగరం** 31804540002032, **దొండపాడు** 21504540005692,

ఒకవేళ మేము పేర్కొనబడిన తేదీన శాఖ వద్ద వేలం పూర్తిచేయకపోతే దానిని వారి ఆన్‌లైన్ ఇ-వేలం ప్లాట్‌ఫారం **https://gold.samil.in** లో శ్రీరాం ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ (SAMIL) లేదా ఆన్‌లైన్ ఇ-వేలం ప్లాట్‌ఫారం **https://egold.auctiontiger.net** పై ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్) ద్వారా 29-08-2026న మ॥12.30 గం.ల నుండి మ॥3.30గం.ల మధ్య నిర్వహించడం జరుగుతుంది. ఒక వేళ 29-08-2026న ఇ-వేలం పూర్తికాకపోతే దానిని అవే నియమనిబంధనలపై తదుపరి పనిదినములలో తిరిగి వేలం వేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు.

సం/- అధీకృత అధికారి, ఇండెల్ మనీ లిమిటెడ్

రాష్ట్రంలో 1,599 పాఠశాలల్లో నైపుణ్య శిక్షణ

- సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్రవ్యాప్తంగా 1,599 ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు నైపుణ్య విద్యను అందిస్తున్నామని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన కౌశల్ బోధ్ పాఠ్యాంశాన్ని 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ప్రీ-వొకేషనల్ విద్యగా సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడలో మూడు రోజుల రాష్ట్రస్థాయి కీ రిసోర్స్ పర్సన్స్ (కేఆర్‌పీ) శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీడీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి తన చదువు పూర్తయి బయటకు వచ్చే సమయానికి కనీసం ఒక వృత్తి నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకునేలా తీర్చిదిద్దడమే సమగ్ర శిక్ష ప్రధాన లక్ష్యమన్నారు.

సీఐ నాగరాజు రిమాండ్ ఆగస్టు 11 వరకు పొడిగింపు

- క్వాష్ పిటిషన్‌పై నేడు విచారణకు ఛాన్స్

అమరావతి, ఆంధ్రప్రభ : గాదె సాయికృష్ణ కేసులో నిందితుడైన సీఐ నాగరాజు జ్యుడీషియల్ రిమాండ్‌ను విజయవాడ కోర్టు ఆగస్టు 11 వరకు పొడిగించింది. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న నాగరాజును సిట్ అధికారులు వర్చువల్‌గా కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా, నాగరాజును ఏడు రోజుల పాటు విజయవాడ సిట్ కార్యాలయంలో విచారించేందుకు సుప్రీంకోర్టు ఇటీవల అనుమతి ఇచ్చింది. అయితే మిగిలిన షరతులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిట్ రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ నాగరాజు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై బుధవారం విచారణ జరిగే అవకాశం ఉంది.

వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు

అమరావతి,ఆంధ్రప్రభ: ఉన్నత విద్యా రంగంలో పనిచేసే ఉద్యోగులు, పారిశ్రామిక నిపుణుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ప్రభుత్వం అనుమతించింది. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2027 నుంచి ఈ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. అనుమతించిన కోర్సుల్లో ఇంజనీరింగ్ టెక్నాలజీ (యూజీ, పీజీ), మేనేజ్మెంట్ (ఎంబీఏ), ఎంసీఏ ఉన్నాయి. కోర్సుల్లో ప్రవేశాలను రాష్ట్ర రిజర్వేషన్ విధానం, యూనివర్సిటీ అనుబంధ నిబంధనలు, ఏఐసీటీఈ మార్గదర్శకాలకు లోబడి నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

హైడ్రాపై తగ్గేదే లేదు

- హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తాం
- తప్పుడు పత్రాలతో కోర్టును తప్పుదోవపట్టించారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో : హైడ్రా విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, పార్కుల ఆక్రమణలను తొలగించడంలో హైడ్రా సమర్థంగా పనిచేస్తోందని, దీన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం.. కబ్జాదారులు తప్పుడు పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు, చెరువులను పరిరక్షించడమే హైడ్రా లక్ష్యమని, కోర్టులపై తమకు పూర్తి గౌరవం ఉందని చెప్పారు. హైకోర్టు ఆదేశాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు

ప్రశ్నాపత్రాల లీకేజీలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్తంగా కఠిన విధానం అవసరమని సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టామని తెలిపారు.

అమెరికా న్యూజెర్సీలో రోడ్డు ప్రమాదం

- ఆగివున్న కారును వెనక నుంచి ఢీ కొట్టిన మరో కారు
- తెలంగాణ టెక్కీ దీపారెడ్డి దుర్మరణం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీపతి దీపారెడ్డి(44) దుర్మరణం చెందారు. రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన దీపారెడ్డి భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు.ప్రమాదం జరిగిన సమయంలో, వారు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద నిలిచినప్పుడు, వేగంగా వచ్చిన మరో వాహనం వారి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీపతి దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. ఈ ప్రమాదం సమాచారం తెలుసుకున్న ఆకుతోటపల్లి గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న స్థానిక న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ప్రమాదం అమెరికాలో తీవ్ర కలకలం రేపింది, దీపారెడ్డి భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషాదంలో ఆమె కుటుంబానికి మద్దతుగా నిలవడానికి స్నేహితులు, బంధువులు ముందుకు వస్తున్నారు. వారు ఆమెను మర్చిపోలేరు, మరియు ఆమె జీవితాన్ని స్మరించుకుంటూ, ఆమెతో ఉన్న అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ సంఘటనతో పాటు, అమెరికాలో భారతీయులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కూడా చర్చనీయాంశంగా మారాయి.ఈ ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో, వాటి నివారణకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో అనే అంశంపై చర్చిస్తున్నారు.

MANAPPURAM FINANCE LTD.
CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House,
P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 17.08.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

శ్రీకాకుళం, ఆముదాలవలస, 0121190700048892, 9531, 9944, 0956, 1656, 2036, 2072, 2113, 2247, 2426, 2751, 2924, 3038, 3083, 3095, 3124, 3137, 3197, 3216, 3295, 3305, 4936, 4938, 0121190730011912, 2187, 4455, 4724, 4746, 5179, 5394, 6118, 6187, 6589, 6614, 6615, 6637, 3516, 3517, 3518, 3519, 3520, 3521, 3522, 3531, 3538, 3540, 3543, 3549, 3552, డే అండ్ నైట్ జంక్షన్, 0109220700055946, 5948, 6146, 7267, 7910, 8078, 8339, 9202, 0324, 0344, 0429, 0439, 0888, 1189, 1664, 1837, 1841, 1845, 3572, 3576, 3581, 3583, 0109220730022109, 0038, 0045, 0046, 0048, 0049, 0050, 0051, 0052, 0057, 0065, 0067, 0068, దోలపేట జంక్షన్, రాజాం, 0131680700031171, 1316, 2210, 2494, 3109, 3229, 3558, 4043, 4112, 4392, 4619, 4660, 4907, 4956, 5003, 5009, 5016, 5022, 5054, 5070, 0131680730011253, 1938, 3143, 3314, 3349, 7530, 7532, 7536, గుజరాతిపేట, 0133720700043173, 5467, 5737, 5877, 6928, 7467, 7744, 8406, 8587, 8630, 8870, 9357, 9414, 9455, 9520, 9671, 9672, 0133720730009837, 3096, 3761, 5320, 5646, 5800, 7497, 7509, 7679, 4489, 4492, 4493, 4498, 4499, 4500, 4501, 4507, 4511, 4514, 4516, 4518, ఇచ్ఛాపురం, 0120300700040840, 3317, 3404, 3807, 3900, 4367, 4805, 5303, 5435, 5447, 5507, 5734, 5870, 6176, 6252, 6263, 6326, 6420, 6435, 0120300730024322, 4470, 5273, 5314, 5316, 5362, 5370, 5431, 5502, 5524, 5709, 5741, 5821, 5822, 5823, 5953, 6417, 6780, 6806, 7113, 7424, 7930, 7936, 2992, పలాసా, 0124890700034268, 4286, 4425, 5880, 6299, 6536, 6749, 6814, 6926, 7236, 7300, 7342, 7742, 7942, 8155, 8297, 8485, 8918, 8988, 9003, 9051, 0124890730018279, 8659, 9817, 0607, 0901, 0956, 0957, 1021, 2933, 4747, 5036, 2392, 2393, 2394, 2395, 2400, 2402, 2403, 2405, 2409, 2410, 2411, 2415, 2417, రాజాం, 0119680700044986, 5351, 5424, 6025, 6269, 6278, 6290, 6882, 6927, 7005, 7223, 7240, 7683, 8000, 8307, 8394, 8565, 8590, 8731, 9402, 9485, 9504, 9714, 9725, 9807, 9817, 9974, 0163, 0232, 0281, 0349, 0460, 0522, 0553, 0650, 0948, 1179, 1570, 1793, 1889, 1942, 1947, 3669, 3675, 3677, 3678, 3679, 3683, 0119680730019796, 1534, 2506, 2585, 3361, 4224, 4432, 4455, 4456, 4468, 4580, 6147, 7060, 7102, 2632, 2633, 2634, 2635, 2636, 2640, 2646, 2647, 2648, 2650, 2663, 2665, సొంపేట, ఎ.పి., 0121800700022067, 2371, 0121800730021675, 5445, 5448, 5449, 5454, 5457, శ్రీకాకుళం జి.టి. రోడ్డు, 0109620700049059, 9242, 0080, 0445, 1552, 3091, 3779, 3780, 4071, 4086, 4216, 4564, 6185, 0109620730016653, 0729, 1469, 1470, 7656, 7668, 7672, 7674, శ్రీకాకుళం పాత బస్టాండు, 0109390700051268, 1362, 1384, 1479, 2836, 4210, 4608, 5016, 5274, 5515, 5540, 5568, 5712, 5727, 0109390730017555, 3814, 3821, 3822, 3823, 3824, 3829, 3831, 3837, 3840, 3841, 3842, 3843, టెక్కలి, 0119870700027700, 7757, 8071, 8324, 8410, 8416, 8712, 8724, 8747, 9175, 9243, 9344, 9357, 9410, 9411, 9479, 9484, 9497, 9515, 9547, 9554, 0483, 0119870730016312, 6628, 6806, 6838, 7479, 7912, 8159, 8192, 1200, 1201, 1202, 1205, 1208, 1209, 1210, విశాఖపట్నం, ఆదర్శనగర్, విశాఖపట్నం, 0121930700056054, 6970, 8099, 8139, 8207, 8537, 8578, 8703, 8855, 8921, 8925, 8929, 8951, 9009, 9060, 9224, 9440, 9685, 9748, 0283, 0471, 0524, 0570, 0903, 1119, 1346, 1469, 1860, 1909, 2019, 2147, 2726, 2882, 3019, 3134, 3153, 3317, 3323, 3324, 3366, 3424, 5642, 0121930730020347, 2305, 3074, 4606, 4679, 4729, 5378, 6498, 6809, 8220, 8301, 8380, 8433, 8450, 8586, 8593, 7806, 7807, 7808, 7809, 7810, 7811, 7820, 7821, 7826, 7832, 7833, 7834, 0108, అగనంపూడి, 0121080700061209, 2325, 2382, 2905, 3231, 3461, 3485, 3907, 4916, 5000, 5024, 6118, 6158, 6181, 6757, 7012, 7315, 7471, 7649, 7731, 8115, 8155, 8211, 8238, 8242, 8287, 8332, 8341, 8508, 8541, 8683, 8684, 1285, 1291, 0121080730056610, 9578, 9780, 0683, 2753, 8107, 8427, 9629, 4558, 4568, 4569, 4571, 4572, 4573, 4574, 4575, 4576, 4577, 4578, 4582, 4592, 4594, 4602, 4603, 4605, 4606, 4609, 4610, అక్కాయపాలెం, విశాఖపట్నం, 0112780700078545, 9210, 9276, 9315, 9346, 9627, 0096, 0566, 1385, 1834, 2131, 2218, 2543, 2573, 2643, 2802, 2898, 3303, 4018, 4198, 4306, 4492, 4664, 4810, 4901, 5059, 5127, 5431, 5523, 5811, 5853, 5924, 5959, 6022, 0112780730040365, 7052, 8496, 8805, 8896, 0253, 0254, 0257, 0258, 0259, 0260, 0261, 0280, 0281, 0282, 0284, అక్కిరెడ్డిపాలెం, విశాఖపట్నం, 0124340700054310, 4362, 4559, 5250, 5904, 6337, 6437, 7047, 7097, 7310, 7311, 7325, 8294, 8375, 8790, 9061, 0673, 0124340730050024, 0034, 0405, 0556, 1444, 1731, 2427, 2849, 2941, 0830, 0831, 0832, 0834, 0835, 0839, 0840, 0842, 0843, 0148, అల్లిపురం, విశాఖపట్నం, 0123600700046949, 7982, 8571, 8581, 8695, 8880, 9243, 9477, 9714, 9735, 9842, 9905, 9934, 0052, 0157, 0219, 0262, 0317, 1071, 1275, 1389, 1945, 2070, 2175, 2199, 2281, 2400, 2409, 2821, 4745, 0123600730011223, 4053, 4055, 4188, 4706, 5079, 5445, 5577, 5795, 7131, 7286, 3665, 3670, 3676, 3677, 3679, 3684, అనకాపల్లి, 0104400700758236, 8346, 9442, 0168, 0477, 1733, 2164, 0104400730022780, 2928, 3541, 3986, 4115, 4480, 4655, 6491, 6533, 1789, 1794, 1802, 1803, 1804, అరిలోవ, 0110820700104476, 4616, 4982, 5017, 6947, 7071, 7195, 7232, 7314, 7524, 8133, 8369, 8457, 8513, 8559, 8576, 8600, 8677, 9243, 9263, 9590, 9859, 0058, 0469, 0603, 1513, 2120, 2841, 3323, 3388, 3586, 3640, 3641, 3861, 7194, 7233, 0110820730024968, 5226, 5261, 5902, 5953, 6662, 6805, 7954, 8345, 8892, 9321, 1332, 2365, 2258, 2261, 2274, అచ్యుతాపురం, 0120630700045092, 5552, 6393, 6532, 6569, 6997, 7101, 8075, 8339, 8702, 8859, 9034, 9126, 9136, 9141, 9143, 9179, 9341, 9450, 9567, 9588, 9598, 9618, 9669, 0120630730021745, 2770, 3257, 3619, 3682, 5619, 5682, 0274, 2307, 2308, 2309, 2310, 2312, 2313, 2314, 2316, 2325, బి.సి.రోడ్డు జంక్షన్, విశాఖపట్నం, 0104730700106944, 7840, 8183, 8557, 8586, 9279, 9868, 0035, 0181, 0400, 1484, 1576, 2647, 2844, 2980, 3027, 3370, 3587, 3939, 4044, 4167, 4555, 5079, 5104, 5810, 5878, 5926, 6000, 6019, 6089, 6153, 8739, 0104730730027971, 9936, 0133, 3827, 5433, 5434, 5437, 5443, 5444, 5445, 5447, 5458, 5459, 5460, భీమునిపట్నం, 0118290700059848, 0256, 0571, 0707, 0947, 1263, 3144, 3642, 3842, 4738, 4988, 0118290730022756, 2944, 7301, 7574, 7819, 8977, 7408, 7420, 7421, చోడవరం, 0118950700024058, 4133, 4518, 4978, 5132, 0118950730014349, 4538, 8529, 8530, 8531, 8534, డాబాగార్డెన్, 0127710700046868, 7723, 7740, 7857, 7870, 7940, 7959, 8171, 8605, 8737, 8819, 9008, 9494, 9823, 9882, 0097, 0110, 0129, 0212, 0223, 0332, 0514, 0582, 0677, 0689, 0788, 0847, 0878, 0908, 1410, 1558, 1568, 1569, 1586, 1609, 1610, 1649, 1734, 3334, 0127710730021612, 4880, 5605, 5645, 4244, 4245, 4246, 4250, 4251, 4252, 4257, 4258, 0143, గాజువాక, 0126030700087214, 8441, 8870, 9612, 9958, 0360, 0532, 0611, 1369, 1710, 2214, 3611, 3617, 3937, 4042, 4253, 4385, 4518, 4621, 4688, 4724, 4870, 5115, 5138, 5320, 5331, 5457, 5569, 7987, 0126030730064012, 4991, 5013, 7953, 8104, 9115, 9590, 0136, 0344, 1806, 1830, 1878, 3088, 3299, 3304, 3305, 3375, 3384, 3385, 3386, 3406, గోపాలపట్నం, 0109870700056813, 7558, 9324, 9927, 9937, 0159, 0299, 0519, 0840, 1042, 1146, 1346, 1520, 1637, 1938, 2148, 2167, 2215, 2293, 2364, 2374, 2489, 2543, 2709, 2793, 2897, 2960, 2994, 0109870730029728, 2499, 2551, 3078, 3128, 3183, 3751, 3760, 3761, 3768, 3770, 3771, 3772, 3773, 3778, 3779, 3780, 0320, హెచ్.బి.కాలనీ, వైజాగ్, 0119990700047041, 7053, 7454, 7623, 8677, 9086, 9403, 0110, 0869, 1470, 2261, 2473, 2796, 2810, 2871, 2928, 3046, 3079, 3145, 3211, 3414, 3501, 3522, 3965, 6025, 0119990730027216, 7801, 8322, 0493, 4582, 5567, 5571, 5574, 5577, 5579, 5580, 5581, 5582, 5585, 5586, 5588, 5591, 5592, 5593, ఇసుకతోట, 0109460700067216, 7785, 7800, 7935, 8192, 8752, 8784, 9826, 0221, 0475, 1141, 2188, 2639, 3648, 3660, 3723, 3749, 4186, 4245, 4434, 4449, 4568, 4998, 5078, 5101, 5116, 7112, 0109460730036651, 7997, 2631, 4305, 4714, 4715, 6941, 9624, 2885, 2886, 2889, 2894, 2895, 2897, 2900, 2901, 2903, 2906, 2907, కణితి రోడ్డు, వడ్లపూడి, 0124870700057103, 9475, 9997, 0867, 0970, 1176, 2548, 2572, 2893, 3105, 3301, 3331, 3359, 3439, 3471, 3479, 0124870730042780, 2877, 1139, 1140, 1141, 1142, కూర్మన్నపాలెం, 0113520700053380, 6301, 6599, 7193, 7206, 8535, 8624, 8729, 8875, 9587, 9632, 0553, 0841, 0906, 0932, 1263, 1451, 1570, 1654, 1752, 1797, 1798, 2137, 2161, 2411, 4482, 4490, 0113520730053404, 7199, 0080, 0535, 0569, 7702, 7712, 7713, 7714, 7715, 7716, 7717, 7724, 7727, 7735, 7736, 7739, 7745, 7746, 7748, మాధిలీపాలెం రోడ్డు ఎన్ఎడి, 0105580700061028, 1774, 1990, 1997, 2175, 2493, 2526, 2700, 2848, 3474, 3548, 3980, 4298, 4365, 4410, 4411, 4459, 4515, 4539, 4575, 4656, 4697, 0105580730025853, 5995, 0139, 0159, 6221, మధురవాడ, 0116810700055463, 9628, 9907, 0037, 0227, 1152, 1180, 1327, 1381, 1558, 1743, 1782, 1893, 2082, 2182, 2382, 2475, 2549, 2629, 2651, 3019, 3123, 3214, 3588, 3629, 3874, 4036, 4249, 4320, 4483, 4559, 4687, 4700, 4732, 4973, 5170, 5581, 5591, 5724, 5756, 6102, 6478, 6515, 6657, 6697, 6797, 6955, 7437, 7471, 7587, 7672, 0842, 0857, 0858, 0861, 0868, 0870, 0871, 0116810730031079, 1636, 4899, 8494, 0197, 0291, 0299, 0357, 0372, 0626, 2286, 2331, 2533, 3754, 4451, 5861, 7139, 7140, 9444, 6197, 6200, 6201, 6203, 6204, 6205, 6206, 6207, 6213, 6216, 6217, 6218, 6219, 6220, 6222, 6223, 6230, 0344, మర్రిపాలెం రోడ్డు ఎన్ఎడి, 0127450700039655, 0024, 0578, 0964, 1192, 1568, 2541, 3463, 3491, 4271, 4302, 4324, 5838, 0127450730022009, 5803, 9148, 6183, 6188, 6189, 6198, మర్రిపాలెం సెంటర్, 0101380700803985, 4743, 4757, 5297, 5547, 5962, 6630, 6729, 7196, 0101380730028297, 0265, 0774, 2479, 2584, 0215, 0216, 0217, 0223, 0225, 0229, 0230, 0236, 0238, 0239, మర్రిపాలెం, విశాఖపట్నం, 0124330700060340, 0408, 0529, 1096, 1371, 2004, 2063, 2682, 2726, 2882, 3082, 3527, 3739, 3846, 4044, 4213, 4247, 4305, 4308, 4335, 4403, 4406, 4474, 4482, 4559, 4581, 4610, 4631, 4723, 5089, 5165, 5262, 5384, 5421, 5644, 5813, 5910, 5972, 5981, 6023, 6035, 6075, 6199, 6590, 6746, 6898, 8848, 0124330730019134, 1164, 1576, 3144, 5304, 5686, 7015, 7524, 7861, 8450, 8494, 8501, 8505, 8597, 8693, 6233, 6237, 6238, 6239, 6242, 6243, 6244, 6246, 6250, 6251, 6252, మురళీనగర్, 0110810700062350, 2390, 2477, 2582, 2586, 2660, 4144, 4207, 4412, 4692, 4789, 5054, 5788, 5851, 6069, 6074, 6313, 6513, 6686, 7320, 7428, 7694, 7918, 8126, 8959, 9187, 9232, 9399, 9502, 9547, 9666, 9680, 9759, 9781, 9813, 9826, 9827, 9857, 9888, 2725, 2935, 0110810730038059, 9077, 0676, 1626, 2317, 2463, 2905, 3062, 3490, 4741, 4830, 5207, 7575, 7868, 0038, 6241, 6782, 6791, 6792, 6801, 6803, 6804, 6805, 6806, 6817, 6821, 6822, 6823, 6824, 6825, 6826, 6828, 6829, 6830, 6834, 6836, 7104, నర్సీపట్నం, 0116720700042829, 3118, 3121, 3789, 3821, 4337, 4821, 4851, 5235, 5539, 5552, 5707, 5726, 5781, 5787, 5841, 6074, 6151, 6292, 6337, 6427, 6462, 6513, 6545, 0116720730023451, 3530, 5367, 5753, 6186, 6783, 7298, 7486, 7665, 7666, 4247, 4249, 4255, పూర్ణా మార్కెట్, 0104850700055434, 6058, 6831, 7311, 8565, 8597, 8817, 9045, 9227, 0257, 0886, 1143, 1145, 1406, 1626, 1828, 2193, 2260, 2394, 2784, 2824, 2828, 2843, 3019, 3164, 3186, 5099, 5104, 0104850730013587, 5183, 7734, 7897, 8112, 8870, 0105, 1091, 1235, 8733, 8734, 8737, 8742, 8749, 8752, 8753, 8754, 8756, 8757, 8763, 8764, 0118, పోతినమల్లయ్యపాలెం, 0123610700066370, 6395, 7448, 7662, 7767, 8018, 8134, 8187, 8189, 8207, 9020, 9082, 9561, 9649, 0182, 0816, 2630, 3360, 3742, 4638, 4646, 0123610730027915, 2619, 3456, 9160, 9161, 4986, 4996, 5008, 5009, 5012, 5013, 5014, 5019, 5020, 5021, రామ్‌నగర్ విశాఖపట్నం, 0117000700044990, 5952, 7940, 8355, 8374, 8889, 9236, 9320, 9373, 9504, 9634, 9643, 9745, 9792, 9838, 0286, 0287, 0366, 0420, 0427, 2138, 0117000730026841, 8265, 1744, 2384, 2529, 4467, 4716, 6343, 7534, 8107, 7482, 7485, 7486, 7488, 7489, 7490, 7491, 7492, 7493, 7495, 7512, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం, 0131730700031103, 3230, 3560, 3909, 4454, 4594, 0131730730021237, 3837, 4064, 1237, 1239, 1242, 1245, 1246, 1247, 1250, 1252, 1259, 1260, సింహాచలం, విశాఖపట్నం, 0133700700036567, 7699, 9495, 9593, 9671, 9858, 9902, 9912, 9981, 0272, 0490, 0578, 0613, 1414, 2059, 2143, 2729, 2785, 3025, 3535, 3621, 3651, 3842, 4362, 4381, 4491, 4498, 4592, 4598, 4632, 7100, 7102, 7106, 0133700730019759, 1914, 7120, 7412, 7413, 7471, 7535, 7804, 7936, 7972, 9915, 1047, 3762, 3768, 3778, 3779, 3782, 3783, 3784, 3785, 3787, 3789, 3791, సూర్యాబాగ్, వైజాగ్, 0109250700070739, 2287, 2440, 2790, 2963, 3056, 3203, 3954, 3970, 4660, 4701, 4721, 5242, 5568, 5971, 6119, 6271, 7138, 7141, 7145, 7159, 7361, 7608, 7649, 7650, 7977, 8007, 8015, 9976, 0109250730022408, 2657, 4751, 4889, 5098, 5719, 5837, 6296, 6616, 5303, 5308, 5309, 5312, 5318, 5326, 0244, తాడిచెట్లపాలెం, 0125320700061998, 2181, 4253, 4709, 4835, 6367, 7316, 8157, 8804, 9191, 9433, 9499, 0007, 0302, 0582, 0710, 0734, 0774, 0805, 0912, 1173, 0125320730023578, 4485, 6383, 7267, 7511, 7512, 7831, 9553, 9770, 0941, 1186, 3458, 3461, 3466, 3468, 3481, 3483, 0255, వైజాగ్, 0104330700826267, 6373, 6530, 6700, 7016, 7389, 8442, 8574, 8642, 8967, 9095, 9104, 9281, 9703, 0198, 0718, 0975, 0977, 1112, 1369, 1455, 1699, 2139, 2264, 2287, 2392, 2409, 2459, 4278, 4279, 0104330730032214, 2619, 5446, 5682, 6270, 7347, 7570, 0269, 0773, 0869, 1036, 0613, 0622, 0625, 0626, 0629, 0630, 0631, 0633, 0638, 0639, 0640, విజయనగరం, బొబ్బిలి, 0116010700055531, 7007, 7599, 7798, 8008, 8577, 8921, 9258, 9528, 9601, 9624, 9788, 9944, 0275, 0306, 0352, 0501, 0816, 0860, 0877, 1711, 1712, 2036, 2175, 2187, 2288, 2675, 2751, 2998, 3189, 3529, 3654, 3814, 3815, 3872, 3963, 3968, 3971, 4013, 4058, 4059, 4127, 4136, 4153, 4190, 0116010730027297, 8209, 8630, 9124, 0692, 1063, 1066, 1085, 1921, 2048, 3398, 3408, 3483, 3484, 3796, 6125, 6224, 6557, 6908, 5819, 5820, 5821, 5822, 5823, 5826, 5832, 5841, 5843, 0346, 0234, CHEEPRUPALLI, 0137010700013568, 3727, 4535, 4690, 6425, 7912, 0137010730045709, 5834, 6124, 6156, 6285, 7195, 8032, 8243, 1933, 1934, 1949, జామి, 0123110700042716, 3732, 3985, 4733, 4792, 4970, 5215, 5368, 5422, 5635, 5644, 5743, 5794, 5857, 5969, 6211, 6255, 6289, 6357, 6361, 6588, 6616, 6788, 6817, 6925, 7037, 7042, 7044, 7060, 7195, 7385, 7425, 0123110730010227, 0512, 0513, 1134, 1224, 1292, 1846, 2568, 5141, 9706, 9709, కోట సెంటర్, 0103160700084506, 6988, 2496, 3663, 4488, 5077, 5962, 6092, 7481, 7736, 7833, 7961, 8004, 8403, 8599, 8636, 8740, 8835, 8863, 8907, 9363, 9630, 9771, 9821, 0054, 0068, 0077, 0140, 0103160730033226, 5685, 7638, 9081, 9082, 9083, 1460, 1461, 1462, 1465, 1467, 1471, 1480, 1481, 1482, 1483, 1484, 1486, 1487, 1488, 1492, 1500, 1502, 1504, 1505, 1506, 1507, 1508, 1509, 1510, 1511, ఎం.జి.రోడ్డు, విజయనగరం, 0119480700066618, 1747, 1972, 2371, 2377, 2969, 3140, 4293, 4899, 5701, 5893, 6072, 6732, 7038, 7220, 7617, 7804, 8052, 8122, 8303, 8304, 8635, 1423, 0119480730042566, 6803, 6876, 7904, 9089, 9242, 9521, 0944, 1667, 5961, 5963, 5964, 5965, 5976, 5978, 5981, 5985, 5988, 5989, 5990, 6000, 6006, మయూరి జంక్షన్, 0109800700089427, 2498, 2771, 3576, 3753, 4740, 5453, 5669, 6312, 6338, 6459, 6791, 7001, 7872, 8789, 8852, 9152, 9744, 9875, 9938, 0075, 0089, 0317, 0328, 0109800730034934, 6223, 6610, 8919, 0672, 1485, 8795, 5138, 5139, 5143, 5144, 5145, 5151, 5152, 5155, 5156, 5159, 5164, 5169, 5170, 5178, 5179, 5180, 5181, 5184, 5185, 0206, నెల్లిమర్ల, 0119560700054043, 4235, 4326, 4374, 4547, 4645, 4688, 4754, 5593, 5764, 6606, 6666, 6676, 6799, 6998, 7390, 7512, 7592, 7679, 7979, 8047, 8093, 8337, 8746, 8814, 8842, 8982, 9033, 9207, 9289, 9599, 9648, 1345, 0119560730015659, 7420, 7597, 7668, 8114, 8124, 8146, 9994, 5254, 5255, 5274, 5275, పార్వతీపురం, 0122720700053850, 3888, 4288, 4374, 4559, 4588, 4690, 4800, 5097, 5278, 5386, 5464, 5568, 5699, 5876, 6028, 6101, 6385, 6429, 6463, 6741, 6778, 7013, 7048, 7163, 7515, 7916, 8079, 8420, 8473, 8551, 8635, 8821, 8829, 8935, 8983, 9373, 9512, 9582, 9646, 9710, 9795, 9796, 9811, 9857, 9939, 9944, 0159, 0315, 0338, 0414, 0420, 0493, 0516, 0657, 2780, 0122720730014496, 4631, 4925, 5765, 6816, 7316, 8070, 8409, 8664, 9079, 9502, 9791, 9849, 2410, 2494, 2754, 0173, 0840, 0841, 0842, 0844, 0862, 0863, 0866, రామభద్రపురం, 0120620700058513, 8813, 9552, 0027, 0249, 0269, 0432, 0527, 1335, 1521, 1711, 1930, 1937, 2250, 2677, 2809, 3028, 3264, 3366, 3502, 3597, 3644, 0120620730011438, 4442, 7032, 7133, 1467, 1472, 1478, 0170, ఎస్ కోట, 0119210700037823, 8241, 8649, 9066, 9693, 9784, 9800, 0516, 0538, 0579, 0580, 0732, 0735, 0817, 1116, 1166, 1246, 1324, 1325, 2894, 0119210730013266, 5887, 6025, 6762, 6763, 6819, 7458, 3674, 3677, 3678, 3684, 3690, 3692, 3695, 0213, సాలూరు, 0116540700040656, 1784, 2235, 2278, 2405, 2434, 4612, 4621, 4768, 4856, 5093, 5095, 5132, 5296, 5367, 5498, 5539, 5606, 5728, 5743, 5820, 5885, 6018, 6038, 6162, 6558, 6588, 8094, 0116540730006780, 7821, 8146, 8271, 9458, 3279, సీతానగరం, 0122570700041178, 1620, 1706, 1852, 2050, 2105, 2360, 2697, 2780, 2788, 2943, 3043, 3272, 0122570730013075, 8552, 8553, 8554, 8555, 8556, 8557, విజయనగరం, 0113050700056407, 6413, 6417, 6524, 8874, 9239, 9279, 9501, 9792, 9870, 9992, 0005, 0057, 0098, 0162, 1851, 0113050730023103, 3430, 4786, 4838, 4865, 6246, 6247, 6845, 6848, 6849, 7392, 7393, 8162, 8407, 9015, 7048, 7052, 7057, 7066, 7067,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తిగల బిడ్డర్లు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డర్లకు తిరిగి చెల్లించబడుతుంది)గా రూ. 10,000/-సమర్పించాలి. బిడ్డర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 9072607147నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున